

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 2 డిసెంబర్ 2025 పేజీలు 8


## పదేళ్ళలో వందేళ్లకు సరిపడా..

# అభివృద్ధి చేసుకుందాం







- ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ వచ్చాక పాలమూరును పట్టించుకున్న సీఎంలు లేరు
- సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా మార్చాం
- పాలమూరులో పసిడి పంటలు పండాలి
- వడ్డించే వాడినే నేను ఎన్ని నిధులైనా ఇస్తా
- అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలి
- మక్తల్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మక్తల్ సూర్యన్యూస్:** ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు జిల్లాను పట్టించుకున్న ముఖ్యమంత్రులు ఎవరూ లేరని, కానీ 2023 డిసెంబరు 7 అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వంలో పాలమూరు జిల్లా ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేల బలగంతో పంపిస్తే తాను తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిని అయ్యానని, వచ్చే పదేళ్లలో వందేళ్ల కు సరిపడా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందాం అని ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. వడ్డించే వాడినే నేను జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకోవడానికి ఎన్ని నిధులైనా ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల తొలి సభ మక్తల్ పట్టణంలో ఏర్పాటు చేయగా ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు సభా వేదిక పక్కన హెలిప్యాడ్ నుంచి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహతో కలసినేరుగా మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి సభా వేదిక వద్దకు చేరుకుని రూ.1038 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజా విజయోత్సవాల సభలో సీఎం ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకున్న తర్వాత విజయోత్సవాల తొలి సభను వెనక బడిన మక్తల్ లో ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీహరి కోరడం.. ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని అడిగారు. అందుకే ఇక్కడి నుంచే విజయోత్సవాల సభను మొట్టమొదటగా ఇక్కడ జరుపుకోవడం జరిగింది. నాకు చాలా సంతోషంగా ఉంది. కౌన్ పూచేగా మక్తల్ అనేది కాకుండా సబ్ కుచ్ పూచే గా, సబ్ కుచ్ ఆయేగా మక్తల్ అని సీఎం వ్యాఖ్యానించారు. ఉమ్మడి రాష్ట్రంలో మన జిల్లాకు చెందిన బూర్గుల రామకృష్ణ సీఎం అయ్యారని, మళ్ళీ 75 ఏళ్ల తర్వాత మీ ఆశీర్వాదంతో పాలమూరు బిడ్డ సీఎం అయ్యారు. అప్పట్లో మన జిల్లా నుంచి మంత్రులు ఎన్నికైనా...



మిగతా 2లో

## రెండవ దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సోమవారం దేవరకద్ర మండలం లో వెంకటా యపల్లి క్లస్టర్-6 నందు వెంకటాయపల్లి, గద్దె గూడెం సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ల స్వీకరణను కలెక్టర్ పరిశీలించారు. రిటర్నింగ్ అధికారితో పాటు సహాయక రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ బూతులు సంఖ్య అడిగి తెలుసుకున్నారు పోలింగ్ బూతులు 10 ఉన్నాయి అని వారు తెలిపారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్‌ను ఆమె సందర్శించారు. పోలింగ్ స్టేషన్లోలో ఓటర్లకు కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు. దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా అక్కడున్న ఐకెపి సిబ్బందితో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశుల గురించి అడిగారు. కొనుగోలు చేసిన ధాన్యంట్యాగ్ చేసిన మిల్లుకు వెంటనే పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం ధాన్యం కు మద్దతు ధరకు అదనంగా 500 రూ.లు బోనస్ వచ్చిందా అని అడిగింది ఇప్పటివరకు మా సెంటర్లో 3500 బస్తాల సన్న రకం ధాన్యం కొనుగోలు అయ్యింది అని చెప్పారు. వారిలో 26 మంది రైతులకు అకౌంట్లో డబ్బులు కూడా వచ్చాయి అని కలెక్టర్‌కు వారు తెలిపారు. ఇప్పుడు ఉన్న దొడ్డు రకం దాన్యం 1600 బస్తాలు రైస్ మిల్లుకు రేపటి వరకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ చేపడుతున్నాం

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, ప్రతినిధి సూర్యన్యూస్:** 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి నామినేషన్ల నమోదు, తిరస్కరణ, ఉపసంహరణ ప్రక్రియలను సజావుగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ఎన్నికల అధికారి రాణి కుమిదిని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ల ప్రక్రియ ఉపసంహరణ తిరస్కరణలను ఎన్నికల నిబంధనలకు లోబడి మాత్రమే నిర్వహించాలని ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా నామినేషన్ల ప్రక్రియలను అత్యంత పకడ్బందీగా సజావుగా పరిశీలించి, చేపట్టాలని ఉమ్మడి జిల్లాల కలెక్టర్ల వారీగా నామినేషన్ల ప్రక్రియ పై ఆమె ఆరా తీశారు. నాగర్ కర్నూలు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజ్యలక్ష్మి, వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో నామినేషన్ ప్రక్రియలను అత్యంత సజావుగా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని మొదటి విడతలో సర్పంచ్ల నామినేషన్ల ఎలాంటి తిరస్కరణకు గురి కాలేదని, వార్డు సభ్యులకు సంబంధించి 3357 నామినేషన్లు రాగా అందులో 13 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, నాగర్ కర్నూలు జిల్లాలో మొదటి విడతలో జరిగే ఎన్నికల్లో ఆరు గ్రామపంచాయతీలకు ఓకే నామినేషన్ నమోదు జరిగాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ ద్వారా పకడ్బందీ చర్యలు చేపట్టినట్టు సమస్య ఆత్మక ప్రాంతాలలో పటిష్టనిగా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు బయలు దేరిన జిల్లా బాలికల జట్టు



**కల్వకుర్తి సూర్యన్యూస్:** ఈనెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లాలోని హాలియాలో జరుగుతున్న 51వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారని జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ, యాదయ్య గౌడ్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాకు పేరు తీసుకురావాలని జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనాలని పేర్కొన్నారు, గత వారం రోజుల నుండి మహాత్మ జ్యోతిరావు బాపులే జూనియర్ కళాశాల కల్వకుర్తి మైదానంలో శిక్షణ శిబిరం ఏర్పాటుచేసి క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు. రాష్ట్రస్థాయి క్రీడలకు బయలుదేరిన క్రీడాకారులకు లాస ఫ్యూచర్ సిటీ ప్రతినిధి సునీల్ యాదవ్ క్రీడా కారులకు క్రీడా దుస్తులను అందజేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యామిని, హై స్కూల్ ప్రిన్సిపల్ నాగమణి, జిల్లా అసోసియేషన్ సభ్యులు రమేష్, మోహన్ లాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పరమేష్, శ్రీనివాసులు, బాల శ్రీ, లలిత, జ్యోతి, తదితరులు ఉన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ సర్పంచుల నామినేషన్



**ఆత్మకూరు/ మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన రంగారెడ్డి మరియు ఎల్లప్ప సోమవారం నామినేషన్ వేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆదేశానుసారం ఇరువురు ఈరోజు మూలమల్ల గ్రామానికి నామినేషన్ దాఖలు చేసిన రంగారెడ్డి మరియు ఎల్లప్ప వారి నామినేషన్ దాఖలను ఎన్నికల అధికారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, ఆత్మకూరు టిఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ వేణు రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ ,శ్రీధర్ జోషి, శేరిఫ్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో. సంవత్సరమైనా అందని కాస్మొటిక్ చార్జీలు

**సూర్య ఉండవెల్లిన్యూస్:** ఉండవెల్లి మండలలోని మైనార్టీ గురుకులంలోని చదివే బాల బాలికలకు సంవత్సరమైనా కాస్మోటికి చార్జీలు రావడంలేదని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పేద విద్యార్థులకు గురుకులంలో చదువుకోవడానికి అన్ని వసతులు కల్పించిన. నెల నెల కాస్మోటిక్ ఛార్జీలు రాకపోవడంతో పేద విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. అన్ని సాంఘిక సంక్షేమ హాస్టల్లో పేద విద్యార్థులకు నెల నెల చార్జీలు అందిస్తున్న మైనార్టీ గురుకులం నుండి పేద విద్యార్థులకు కాస్మోడిచార్జిలో అందడం లేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఆడపిల్లలకు చెల్లించడంలో ప్రభుత్వం ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వివరించడం జరిగిందని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి మైనార్టీలోని చదివే వాళ్ళు ఆన్లైన్లో బ్యాంకు ఖాతాలను నమోదు చేసుకున్న చెల్లించడం లేదని వారన్నారు. ఉండవెల్లి మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలోనూ సుమారు 500 మంది విద్యార్థులు విద్యాబాలసన చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారుల స్పందించి వెంటనే కాస్మోడి చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## రెండో రోజు పుంజుకున్న నామినేషన్లు



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలంలో సోమవారం వివిధ గ్రామ పంచాయతీలకు నామినేషన్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగింది. సర్పంచుకు 31 నామినేషన్లు వార్డు మెంబర్లకు 37 నామినేషన్లు వచ్చినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీపాద తెలిపారు. పిన్నెంచెర్ల సర్పంచ్ కు 4, వార్డు మెంబర్ కు 5, మూలమల్ల సర్పంచ్ కు 3, వార్డు మెంబర్లకు 6, జూరాల సర్పంచ్ కు 2, వార్డ్ మెంబర్ కు 2, బాలకృష్ణాపూర్ సర్పంచ్ కు 7 ,వార్డు మెంబర్లకు 7, మోట్లపల్లి సర్పంచ్ 1, దేవరపల్లి సర్పంచ్ 1, వార్డు మెంబర్లకు 5, తిప్పడం పల్లి, సర్పంచుకు 1, ఆరేపల్లి సర్పంచ్ కు 3, కతే పల్లి సర్పంచ్ కు 5 ,వార్డు మెంబర్లకు 3,తుంపల్లి సర్పంచ్ కు 2, వార్డ్ మెంబర్ కు 1, రేచింతల సర్పంచ్ కు 2, వార్డ్ మెంబర్లకు 8 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు : అచ్చంపేట డీస్పీ శ్రీనివాస్



**లింగాల, సూర్య న్యూస్:** ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారంగా కఠిన చర్యలు తప్పవని అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. సోమవారం లింగాల పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమ నిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎన్నికల కోడ్)ను పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు, రాజకీయ పార్టీలు, పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. నియమావళి నిభందనలు ప్రకారం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిఘా పెడుతామన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు గాని డయల్ 100 కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిషేదిత వస్తువులు, అక్రమ మద్యం, నాటు సారా, డబ్బు, ధృవపత్రాలు లేని విలువైన ఆభరణాలు, వస్తువులు అక్రమ రవాణా జరగకుండా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఎన్నికలలో కేసుల్లో ఉన్న నెరస్థులను ముందస్తుగా బైండోవర్ చేస్తామన్నారు. సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఉంచామని, తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టించడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంభందిత వ్యక్తులు,వాట్సప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. శాంతి భద్రతకు భంగం కలిగించే ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో అశ్లీల, అసత్య, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయరాదని అన్నారు. నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం చట్టవిరుద్ధమన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదని అన్నారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో ఎన్నికల కేసులు నమోదైతే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని గుర్తు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు, భీమ్లా నాయక్, రాజ్యలక్ష్మి



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ సెంటర్‌ను (యంసియంసి) జిల్లాకు కేటాయించిన సాధారణ పరిశీలకులు రాజ్యలక్ష్మి వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్ లు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్ ను పరిశీలించి, ఇప్పటి వరకు వివిధ దిన పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆరా తీశారు. అన్నివివరాలు రికార్డులో రాయాలని, స్థానిక మీడియాలో వచ్చే వార్తలపై దృష్టి సారించాలని సూచించారు. అన్ని రికార్డులను ప్రతి రోజూ నమోదు చేయాలని ఆమె సూచించారు. మీడియా సెంటర్ నిర్వహణపై ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. డిపిఓ శ్రీరాములు, నోడల్ అధికారులు సీతారాం నాయక్, భాస్కర్, మీడియా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డాకులలో విజయవంతమైన సోషల్ ఫోరం టాలెంట్ టెస్ట్



**అడ్డాకుల, సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ అడ్డాకుల పాఠశాల ప్రాంగణంలో సోమవారం తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ విజయవంతం అయింది. పరీక్ష క్యూస్షన్ పేపర్‌ను ఎంఈఓ ప్రకాష్, జీహెచ్ఎంజీ జ్యోతి, సాంఘిక శాస్త్రం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రతంగా పాణి రెడ్డి కార్యక్రమంలో పాల్గొని క్యూస్షన్ పేపర్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతరగతుల నుంచే కాంపిటీషన్ పరీక్షలు నిర్వహించడం వల్ల వారిలో పోటీతత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ఆరవ తరగతి నుంచి మండల స్థాయిలో మొదటి స్థానంలో జెడ్పిహెచ్ఎస్ అడ్డాకుల విద్యార్థులు ఫౌజియా బేగం, జయంత్, యుపిఎస్ గుడిబండ విద్యార్థులు శ్రీవిద్య,అక్షయ నిలిచారు. ఏడవ తరగతి స్థాయిలో జెడ్ పి హెచ్ ఎస్ కన్మనూరు విద్యార్థులు సువర్ణ లావణ్య మొదటి స్థానంలో, జడ్పిహెచ్ఎస్ అడ్డాకుల విద్యార్థులు శాన్విక నాజియా రెండవ స్థానంలో నిలిచారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లా సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనట్లు తరువాత వారు జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా స్థాయి టెస్టులో పాల్గొనవలసి ఉంటుందని టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు జుర్రు నారాయణ,శివ శివకుమార్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు తెలియజేశారు.

## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్

- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు : తాసిల్దార్ శ్రీనివాసులు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండలంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ)ను తాసిల్దార్ శ్రీనివాసులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినిలకు అందిస్తున్న సౌకర్యాలు, భోజన వసతి, పరిశుభ్రత పరిస్థితులను ఆయన సమగ్రంగా పరిశీలించారు.తనిఖీ అనంతరం మాట్లాడుతున్న ఆయన, మెనూ ప్రకారం భోజనం అందించడం తప్పనిసరి అని కే టేకర్లకు స్పష్టం చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న కూరగాయలు, ధాన్యాలు తదితరాలను పరిశీలించిన తాసిల్దార్, నాణ్యత ప్రమాణాలలో ఎలాంటి రాజీ ఉండకూడదని హెచ్చరించారు. ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పాఠశాల ప్రాంగణం, హాస్టల్ గదులు, వంటశాల తదితరాలను పరిశీలించిన తాసిల్దార్, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. పనులను నిర్లక్ష్యంగా నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.టీచర్ల కు సూచనలు చేశారు. సమయపాలన పాటించడం, విద్యార్థినులకు పరీక్షలపై భయాన్ని తొలగించే విధంగా ప్రోత్సహించడం, చదువుపై ఆసక్తి పెంపొందించడం వంటి అంశాలను గుర్తు చేశారు. విద్యార్థినులకు భద్రత, సౌకర్యాలు, పాఠశాల నిత్య నిర్వహణలో ఎలాంటి లోపాలు తట్టుకోబోమని ఆయన తెలిపారు.తాసిల్దార్ అకస్మిక తనిఖీతో పాఠశాల సిబ్బందిలో అప్రమత్తత పెరిగింది. స్థానికులు పాఠశాల సేవల్లో మెరుగుదల రావడానికి ఈ తనిఖీలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
2 డిసెంబర్2025

## మృతి చెందిన చెంచు కుటుంబానికి బియ్యము, నగదు పంపిణీ చేయించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామపంచాయతీ పరిధిలోని మల్లాపూర్ చెంచు పెంటలో శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందిన బయన్న కుటుంబానికి సోమవారం స్థానిక శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం 5000 రూపాయలు నగదు మృతిని భార్య బాలాగురువమ్మ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు వారికి ముగ్గురు పిల్లలను ప్రభుత్వ హాస్టల్లో వసతి కల్పించి, బాల గురువమ్మకు ఉపాధి చూపిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హామీ ఇవ్వడం ఇవ్వడం జరిగిందని మృతుడి కుటుంబానికి తెలిపారు.

## కోయిలకొండను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### - సర్పంచ్ అభ్యర్థి గద్దె గూడెం మహేశ్వరినర్సింగ్ రావు



**కోయిలకొండ సూర్యన్యూస్:** ప్రజలు ఆదరించి కోయిలకొండ సర్పంచిగా అవకాశం ఇస్తే ప్రజలకు నిరంతరము అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని సర్పంచ్ అభ్యర్థి గద్దె గూడెం రాజేశ్వరి నర్సింగ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయంలో కోయిలకొండ సర్పంచ్ అభ్యర్థిగా గద్దె గూడెం మహేశ్వరి నర్సింగ్ రావునామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. అంతకుముందు వివేకానంద చౌరస్తాలో ఉన్న వివేకానంద స్వామి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్దె గూడెం నవీన్, జెట్టి రాజశేఖర్, జెట్టి సాయన్న, ప్రవీణ్, రాజశేఖర్, నాగరాజు, మందిపల్లి సత్తి, రఘు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామా అభివృద్ధి కోసం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పి సురేందర్ రెడ్డి



**ధరూర్ సూర్యన్యూస్:** మండల పరిధిలోని పారుచర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పి సురేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసినారు. ఈ సందర్భంగా పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామా అభివృద్ధి కోసం ప్రభుత్వా నిధులతో అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామా అభివృద్ధిని కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు. ప్రజలు మోసపోకుండా నిజమైన అభివృద్ధి కావాలంటే నాకు అవకాశం ఇవ్వాలి సర్పంచ్ ఎన్నికల్లో నన్ను గెలిపించండి అని విజ్ఞప్తి చేశారు. వీరి వెంట కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

### - ఉబ్బడితండా సర్పంచ్ అభ్యర్థి హరి సింగ్ నాయక్



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న ఉబ్బడి తాండ గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం అని ఉబ్బడీ తండా సర్పంచ్ అభ్యర్థి హరి సింగ్ నాయక్ తెలిపారు. సోమవారం మండలంలో ఉన్న ఉబ్బతండా సర్పంచ్ అభ్యర్థిగా హరి సింగ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ, ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించానని ఆయన తెలియజేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీలో ఉన్న ప్రతి వీధి అభివృద్ధికి కృషి చేశానని ఆయన తెలియజేశారు. తండాలోఉన్న ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

### - మండల ఉపాధ్యక్షుడిగా వడ్ల మోనప్ప ఏకగ్రీవం



**ఊట్కూర్ సూర్యన్యూస్:** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ, స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని సంస్థాగత నియామకాలను వేగవంతం చేసింది. ఈ క్రమంలో ఊట్కూర్ మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా వడ్ల మోనప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ?ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీకి మోనప్ప చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని అప్పగించినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ఓటుగా మార్చి, పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. నూతనంగా ఎన్నికైన మోనప్ప నాయకత్వంలో ఊట్కూర్ మండలంలో బీఆర్ఎస్ మరింత పటిష్టం అవుతుందని ఆశిస్తున్నాను, అని చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవిందు కుమార్, ముఖ్య నాయకులు సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ ఇబాద్, యువ నాయకులు శివకుమార్, తరుణ్, సమీ, ఆసిఫ్, అభిలాష్ సహా పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ?అంతకుముందు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోయే సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను ఎంపిక చేయటానికి సోమవారం నాడు మండల కార్యకర్తలంతా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గెలుపు గుర్రాలపై చర్చించి, త్వరలోనే అభ్యర్థులను ప్రకటించాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## నామినేషన్ కోసం భారీ ర్యాలీతో శైలజ, శ్రీనివాసులు రెడ్డి

### - జనంతో జన సముద్రంలా మారిన బిజ్వారం
### - ఆ గ్రామం అంతా ఆయన గెలుపు కోసమే



**మల్దకల్ సూర్యన్యూస్:** రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025లో భాగంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శైలజ శ్రీనివాసులు రెడ్డి నామినేషన్ దాఖలు వేశారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం బిజ్వారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శైలజ, శ్రీనివాసులు రెడ్డి గెలిపించుకుంటామని గ్రామస్తులు ముక్తకంఠంతో ముందుకు నామినేషన్ దాఖలు ఉండడంవల్ల ఆ గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు నమ్మయుత్తం అవుతు న్నారు. శైలజ, శ్రీనివాసులు రెడ్డిని గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి శరవేగంగా ముందుకు వెళుతుందని గ్రామస్తులు ఆశాభావంతో ఉన్నారు. ఈ సందర్భంగా శైలజ, శ్రీనివా సులు రెడ్డి మాట్లాడుతూ: గ్రామ ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం ఇస్తే ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించి గ్రామా న్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేం దుకు కృషి చేస్తానన్నారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కలిగే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. గ్రామ ప్రజల శ్రేయస్సుతో పాటు అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్ని ఈ సందర్భంగా వారు తెలిపారు. మాజీ ఎంపీపీలు వై. సత్యారెడ్డి, వై రాజారెడ్డి, నాయకులు మీసాల రాజారెడ్డి,డి సత్య రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## బల్మూరు మండలంలో టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్లో భారీ చేరికలు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం లక్ష్మీ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అంజమ్మ గ్రామ అధ్యక్షులు లింగస్వామి వారితో పాటు 20 మంది టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి (ప్రజా ప్రభుత్వం) ఆకర్షితులై నల్లమల్ల టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ను వీడి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఓబిసి సెల్ అధ్యక్షులు గిరి వర్ధన్ గౌడ్, డిసిసి కార్యదర్శిలు కాశన్న యాదవ్, నర్సింగరావు, ఉపాధ్యక్షులు మషన్న, సింగిల్ విండో డైరెక్టర్ లాల్ రెడ్డి, రమేష్, బాలయ్య, దశరథం, శేఖర్, శంకర్, శ్రీశైలం, మహేష్, మొదలగున వారు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి: బింగిదొడ్డిలో డీకే స్నిగ్ధారెడ్డి



**ఐజ సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే గ్రామాల్లోఅభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని బీజేపీ జిల్లా యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధారెడ్డి అన్నారు. ఐజ మండలం బింగిదొడ్డి గ్రామంలో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గోపాలకృష్ణ నామినేషన్ కార్యక్రమంలో ఆమె సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.కె. స్నిగ్ధారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సీసీ రోడ్లు, వీధి లైట్లు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు సమకూరుతున్నా యని ఆమె స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరుగుతున్న ప్పుడు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఓట్లు అడిగే హక్కు లేదు. గతంలో నిధులు ఇవ్వక, ఇప్పుడు బిల్లులు చెల్లించక సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న దయనీయ పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని స్నిగ్ధారెడ్డి తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో రోడ్లు పూర్తిగా చెడిపోయాయని, మంచి నీటి సమస్యలు ఎక్కువయ్యాయని, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిందని ఆమె పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో వినియోగించడంలో విఫలమైందని మండిపడ్డారు.ప్రజలు మోసపోవడం ఇకచాలు. రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థతను గమనించండి. గ్రామాలకు నిజమైన అభివృద్ధి కావాలంటే భారతీయ జనతా పార్టీకే అవకాశం ఇవ్వాలి. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి, గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేయాలి" అని ఆమె గ్రామంలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బబుల్ రెడ్డి, ఢిల్లీ వాలా క్రిష్ణ, మెడికొండ భీం షేన్ రావ్, శంకర్, లక్ష్మన్ చారి, నాగరాజు, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాపంచాయతీ నామినేషన్లపై ఆర్ఓఏఆర్ఓలకు శిక్షణ



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా ఆర్ఓలు, ఏఆర్ఓలకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈనెల 3 నుంచి 7 తేదీల వరకు క్లస్టర్ల వారీగా కొనసాగనున్న నామినేషన్ కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన మార్గదర్శకాలు ఈసమావేశంలో సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల సరళి, నామినేషన్ పత్రాల పరిశీలన, అభ్యర్థుల అర్హత%-%అనర్హత అంశాలు, న్యాయ పరమైన నిబంధనలు, రికార్డు నిర్వహణ విధానంపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శుల అవగాహన కార్యక్రమాల మూడోవిడతలో భాగంగా ఈనెల 17న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల వరకు వారు స్థానికంగా అందుబాటులో ఉండి ఏ విధమైన తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే నామినేషన్ కేంద్రాలలో శాంతి భద్రతలు, పారదర్శక వ్యవస్థ, అభ్యర్థులకు సమయానుసారం సౌకర్యాలు కల్పించే అంశాలపై ఆర్ఓలు, ఏఆర్ఓలకు సూచనలు ఇచ్చారు. ఈశిక్షణ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో వరుణ్ తేజ్, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ వెంకటేష్, ఆర్వోలు, ఏఆర్వోలు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధికరించాలి - పీయూజేఏసీ



**మహబూబ్‌నగర్ పీయూ సూర్య న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించా రు. తెలంగాణ రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలో పనిచేసున్న 1245 మంది ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధికరించాలని, గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ భద్రతతో కూడిన యూజీసీ పేస్కేల్స్ బేసిక్ పే, ఎచ్ఆర్ఏ, డిఏ, 3% ఇంక్రి మెంట్ తక్షణమే ఇవ్వాలని, ఈనెల 7న సీఎం ఓయూ రాకను స్వాగత్తిస్తు న్నామని అన్నారు. సీఎం తీపి కబురు అందించాలని, అదేవిదంగా ఒప్పంద అధ్యాపకుల రాష్ట్ర జేఏసీ ఓయూలో తలపెట్టిన ఒప్పంద అధ్యాపకుల విన్నప సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని సంఘం నాయకులు డా రవికుమార్ అన్నారు. కార్యక్రమంలో డా శ్రీనివాస్, డా సుదర్శన్ రెడ్డి, డా చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా మంగా రాయల శివుడు



**సూర్య,వనపర్తి ప్రతినిధి:** కొత్తకోట మండలంలోని రామనంతపురం గ్రామ పంచాయతీకి చెందిన మంగా రాయలశివుడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థి మంగా రాయల శివుడు మాట్లాడుతూ ప్రజల అభిమానం, ఆశీస్సులతో సేవ చేయాలనే సంకల్పంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిశానని, ప్రజలకు అందుబాటులో ఉంటా అన్నారు. ఎన్నో ఏండ్లుగా గ్రామ ప్రజలకు వివిధ కార్యక్రమాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు కావలసినప్పుడు అండదండల అందిస్తూ గ్రామ ప్రజలకు సేవ చేస్తున్నానని ప్రస్తుతం ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని గ్రామ ప్రజలకు ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాన్ని అత్యున్నత స్థితిలో ఉంచాలని ఆశిస్తూ ఈ నామినేషన్ దాఖలు చేస్తున్నానని గ్రామ ప్రజలందరూ నన్ను ఆదరించి నాకు మంచి ఓటింగ్ తో గెలిపిస్తారని నమ్మకంతో నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పెద్దముద్దునూరు గ్రామంలో నామినేషన్ క్లస్టర్‌సెంటర్‌ని పరిశీలించిన జిల్లాఅడిషనల్ ఎస్పీఎన్ వెంకటేశ్వర్లు

**నాగర్‌కర్నూల్,సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా రెండవ విడత నామినేషన్ జరుగుతున్న నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద ముద్దునూరు లో నామినేషన్ క్లస్టర్ సెంటర్ ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీఎన్ వెంకటేశ్వర్లు, బందోబస్తులో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ కి మరియు అక్కడ ఉన్న సిబ్బందికి నామినేషన్ కి వచ్చేవాళ్ళకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ వేసే విధంగా చూడాలని సలహాలు సూచనలు చేశారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌తో కలిసి పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్, ఐ.కే.పి., సహకారశాఖ, మిల్లర్‌లతో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు పై సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు,తేమ శాతం ఉన్న ధాన్యం కాంటా వేయాలని అన్నారు. తుపాన్ ప్రభావం దృష్ట్యా వర్షం పడితే ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలని అన్నారు మిల్లర్‌లు వచ్చిన ధాన్యమును వెంటనే దిగుమతి చేసుకొని ఓ.పి.ఎం.ఎస్.లో అంగీకరిస్తే నే రైతులకు మద్దతు ధర విడుదల చేయడానికి ఉంటుందని, కాబట్టి మిల్లర్లందరు సహకరించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తగుచర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు. పత్తి 7 క్వింటాళ్ల పై దిగుబడి ఉంటే రైతు వ్యవసాయ విస్తరణ అధికారి ధృవీకరించిన సర్టిఫికెట్‌తో కొనుగోలుకు తీసుకురావాలని తెలిపారు. మొక్క జొన్న కొనుగోళ్ల పై సమీక్షించి వేగంగా కొనుగోళ్ళు చేయాలని అన్నారు. సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి కృష్ణ, డి.ఆర్.డి.ఓ నర్సింహులు,మార్కెటింగ్ అధికారిని బాలమణి, జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

**- పల్లె ప్రగతితో మారిన రూపురేఖలు**

**- మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు**



**మల్దకల్ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతే గ్రామాల అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇన్చార్జి మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు అన్నారు. రెండవ సాధారణ ఎన్నికల్లో 2025లో భాగంగా సోమవారం కేటీఆర్ ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థిగా దాసరిపల్లి గ్రామానికి చెందిన గోవిందు నామినేషన్ దాఖలు వేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాసు శ్యామల హనుమంతు నాయుడు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ: తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గ్రామాల్లో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉండేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ప్రతి గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు. 2018 ద్వారా ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధిని మన రాష్ట్రంలో కెసిఆర్ చేసి చూపించారు. అదేవిధంగా కేంద్రంతోపాటు సమానంగా కేవలం మన ప్రభుత్వమే నిధులను మంజూరు చేస్తుండడం వల్ల ప్రతి గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి జరిగింది. హరితహారం కార్యక్రమాన్ని మాజీ సర్పంచులు పోటీపడి విజయవంతం చేశారు. పల్లె ప్రకృతి ద్వారా ప్రతి గ్రామానికి ట్రాక్టర్ కొనుగోలు చేసి ఇవ్వడంతో ఉదయం తడి, పొడి చెత్త సేకరించి ఎరువులు తయారు చేసే స్థాయికి జీపీ లు చేరాయన్నారు. 24 గంటలు కరెంటు, ప్రతి గ్రామానికి త్రాగునీరు, పల్లె ప్రకృతి వనం క్రీడ ప్రాంగణములను ఏర్పాటు చేశారు. ప్రతిచెరువు నీటితో కళకళలాడుతోం దన్నారు. ఒకప్పుడు పల్లెటూరుకి పోవాలంటే ఆలోచించేవారు. ఇప్పుడు ప్రతి పండుగలకు గ్రామాలకు పోవాలంటే ప్రోత్సాహం చూపిస్తున్నారు. కెసిఆర్ చేసిన సేవలను మరిచిపోతున్నాం, మళ్లీ టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గోవిందు ను గ్రామ ప్రజలు అందరూ కలిసి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని బాసు శ్యామల హనుమంతు నాయుడు కోరారు.

## ఎన్నికల నిర్వహణపై ప్రొసీడింగు అధికారులకు అవగాహన

**- అసిస్టెంట్ ఎన్నికల నిర్వహణ అధికారి తిరుపతయ్య , ట్రైనింగ్ అధికారి విష్ణు**



**ఉండవెల్లి సూర్య న్యూస్:** ఎన్నికల నిబంధనల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో ప్రొసిడింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని అసిస్టెంట్ ఎన్నికలు నిర్వహణ అధికారి తిరుపతి అన్న. ట్రైనింగ్ అధికారి విష్ణు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ప్రొసీడింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ విష్ణు మాట్లాడుతూ అధికారులకు ఎన్నికల నిర్వహణ జరిపించేందుకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు ఎలాంటి లోటుపాటు లేకుండా. సమర ధ్వంతంగా ఎన్నికల నిర్వహించేందుకు ప్రొసీడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్నిపై అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరిం చాలని ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనకుండా నమోదు ప్రక్రియ కొనసాగించాలని వారు తెలిపారు. ఓటు నమోదు చేసేందుకు తగు జాగ్రత్త తీసుకోవాలని వారు సూచించారు. మొదటగా కాళీ డబ్బా బ్యాలెట్ నమూనా పత్రం వివరాలు అన్ని నిశదీకరించి తెలియజేశారు. ఉదయం 6 గంటలకు పోలింగ్ కేంద్రాల్లో ఉండి అని సరిచేసుకొని నమోదు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొసీడింగు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎన్నికల సందడి నామినేషన్లతో రద్దీగా నామినేషన్ క్లస్టర్ కేంద్రాలు

**- నామినేషన్ కౌంటర్ల వద్ద కోలాహలం**

**- మొదలైన స్థానిక ఎన్నికల వేడి గ్రామాల్లో రాజకీయ ఉత్కంఠ**

**- ఎన్నికల నియమావళి పాటించాలని అధికారుల హెచ్చరికలు**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. సోమవారం నాటికి నామినేషన్ ప్రక్రియ వేగం పుంజుకోవడంతో పెద్దకొత్తపల్లి, సాతాపూర్, పెద్ద కార్పాముల, యాపట్ల మారేడు మాన్ దీన్నే, చంద్రకల్, గంట్రావుపల్లి సహా పలు గ్రామాల్లోని నామినేషన్ క్లస్టర్ సెంటర్ల వద్ద భారీ రద్దీ నెలకొంది. అభ్యర్థులు అనుచరులతో క్యూలు కట్టడంతో కేంద్రాలు కోలాహలంగా మారాయి. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ముందస్తు ఏర్పాటు చేసింది. ప్రతి నామినేషన్ క్లస్టర్ వద్ద బందోబస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. నియమావళిని ఎట్టి పరిస్థితుల్లో ఉల్లంఘించకూడదని, గుంపులు గుమికూడరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వ్యవసాయ పనుల సీజన్ కావడంతో గ్రామాల్లోని రైతులు, కార్మికులు నాయకుల నామినేషన్‌కు వెళ్లాలా? లేక పొలాల్లో పని చేసుకోవాలా? అనే సందిగ్ధంలో ఉన్న వైనం కనిపించింది. నామినేషన్‌కు వెళ్తే వ్యవసాయ పనులు ఎలా అంటూ అనేక గ్రామస్తులు తర్జనభర్జన పడుతున్న దృశ్యాలు కనబడ్డాయి.కొన్ని గ్రామాల్లో పోటాపోటీ నామినేషన్లు దాఖలవ్వడంతో ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. అనేక మంది యువత రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి చూపుతూ నామినేషన్ ఫారంలు తీసుకుంటున్నారు. మేమూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములం కావాలి అంటూ యువ అభ్యర్థుల ఉత్సాహం కేంద్రాల్లో కనిపించింది.ఎన్నికల నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తాహసీల్దార్ శ్రీనివాసులు అభ్యర్థులు, కార్యకర్తలకు సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున ఎలాంటి ప్రలోభాలు, బహూకరణలు, గుమికూడింపులు జరగకూడదని, ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గ్రామాల్లో మొదలైన ఎన్నికల ఈ సందడి వచ్చే రోజుల్లో మరింత ఉత్కంఠ రేకెత్తించే అవకాశం కనిపిస్తోంది.

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమ లబ్ధిదారుల నామినిలకు డబ్బులు అందజేత

### తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్.శ్రీనివాస్



**పెబ్బేర్ సూర్యన్యూస్:** పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కేవలం 436 రూపాయల ప్రీమియంతో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాల కింద, ఇన్సూరెన్స్ చేసిన నలుగురు బాధిత నామీని లకు సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున నగదును అందజేశారు. మొత్తం నలుగురి నామినీలకు 8 లక్షల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ అతి తక్కువ ప్రీమియంతో కేవలం 20 రూపాయలు, 436 రూపాయలతో ఇన్సూరెన్స్ పథకాలను తమ బ్యాంకు శాఖ అందజేస్తుందని ఖాతాదారులు ప్రతి ఒక్కరు స్కీములను ఉపయోగించుకోవాలని మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్రాధికారి సందీప్, క్యాషియర్ రమేష్, వరప్రసాద్, సుజాత, మెసెంజర్ జయంత్ పాల్గొన్నారు.

## గోశాలకు గ్రాసమును దానం చేసిన జిల్లాల్ పూర్ రైతు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** శక్తి పీఠం – శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం ఆధ్వర్యములో నారాయణపేట జిల్లా కేంద్రములో నిర్వహింప బడుతున్న శక్తి పీఠం సురభి గోశాలకు నారాయణపేట మండలం జిల్లాల్ పూర్ గ్రామానికి చెందిన రైతు వసంత్ రెడ్డి 2ట్రాక్టర్ల వారు గడ్డిని దానంగా సమర్పిం చారు.శక్తి పీఠం చేస్తున్న గోసేవలో తాము భాగస్వాములైనందుకు శక్తి పీఠం తరపున , శక్తి పీఠం సురభి గోశాల తరపున బసంత్ రెడ్డికి వారి సమస్త కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు శక్తి పీఠం అధిపతి శాంతానంద్ తెలిపారు. శక్తి పీఠం సురభి గోశాలకు వరిగడ్డి, సొప్ప, పచ్చిగడ్డి, తదితర వస్తురూపంలో దాతలు దానం సమర్పించుకోవచ్చునీ తెలిపారు.పూర్వికుల, పెద్దల దినవారాల సందర్భంగా, వారి జ్ఞాపకార్థం కూడా గోశాల కు దానము సమర్పించు కోవడం జరుగుతుందనీ లో తెలిపారు.గౌరక్షణకు ముందుకు వస్తే ముక్తి అభిస్తుందని అన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభ



**కోడేరు, సూర్యన్యూస్:** మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్‌యుటిఎఫ్) కోడేరు మండల శాఖ మండల మహాసభను సోమవారం నిర్వహించారు. ఈ మండల మహాసభకు టీఎస్ యుటిఎఫ్ మండలఅధ్యక్షులు పెద్ద వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ మహాసభలో గత సంవత్సర కాలంగా విద్యా వ్యవస్థలో పేరుకుపోయిన పలు సమస్యల పట్ల కోడేరు మండల శాఖ స్పందించి పాల్గొన్న కార్యకలాపాల గురించి చర్చించుకొని, భవిష్యత్ ప్రణాళికను రచించారు. అలాగే గత సంవత్సరం ఉన్న మండల కమిటీనే యధావిధిగా ఈ సంవత్సరం కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కమిటీ ఒక సంవత్సర కాలం పాటు పనిచేస్తుందనీ వారు తెలిపారు. ఈ కమిటీ ఎన్నికలో మండల అధ్యక్షుడిగా వి. మహేష్, ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు అగ్గురయ్య, శ్రీనివాసులు, అశోక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీచింగ్ డైరీ ప్రకారంగా విద్యాబోధన చేయాలి : ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల, సూర్య న్యూస్:** ప్రతి ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ ప్రకారంగా విద్యా బోధన చేయాలని మండల విద్యాశాది కారి బషీర్ అహ్మద్ అన్నారు. సోమవారం అప్పాయిపల్లి ప్రాథమికున్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు బోధించినప్పుడే విద్యార్థులు చదువులో రాణించగలరని అన్నారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. మెనూ ప్రకారంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలోని7 మండలాల్లో రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా సజావుగా జరిగేలా చూడాలని, నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లోకి ముగ్గురి కంటే ఎక్కువ అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. సోమవారం ఉదయం రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల రెండో రోజైనా భాగంగా నాగర్ కర్నూల్ మండలాలోని పెద్ద ముద్దునూరు క్లస్టర్‌పరిధిలోని పెద్ద ముద్దునూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పెద్ద ముద్దునూరు, చందుబట్ల, గన్యాగుల గ్రామాల పరిధిలోని సర్పంచులు వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారు. జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు. అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్‌లో అప్డేట్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## జూరాల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

### - శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, సీఎంని సన్మానించిన గద్వాల్ ఎమ్మెల్యే



**గద్వాలప్రతినిధి సూర్యన్యూస్:** ఉమ్మడి మహబూబునగర్ జిల్లాలోని వనపర్తి జిల్లాలోని ఆత్మకూర్ మండలం పర్యటనలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో గద్వాల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం నుండి ఆత్మకూరు వరకు కృష్ణానది పై జూరాల ప్రాజెక్టు హైలెవెల్ బ్రిడ్జ్ 123 కోట్ల రూపాయలతో నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్రమంత్రి దామోదర్ రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డికిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. గద్వాల మండలం కొత్తపల్లి గ్రామం నుండి ఆత్మకూరు వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి నందుకు సీఎంకి రాష్ట్ర మంత్రులకు గద్వాల నియోజకవర్గం ప్రజలందరి తరపున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, నాయకులు మహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వెంకటదాస్ సేవలు మరువలేనివి - కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ గా పదోన్నతి పొంది జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు బదిలీపై వెళ్తున్న డాక్టర్ ఎం వెంకట దాస్ ని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తనఛాంబర్‌లో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం నాగర్కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇటీవల నాగర్ కర్నూల్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓగా పనిచేస్తున్న డాక్టర్ ఎం వెంకట దాస్ సివిల్ సర్జన్ పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఎం. వెంకట దాస్ నాగర్ కర్నూల్ జిల్లా ఆరోగ్య సూచికలు మెరుగు పడటానికి విశిష్టమైన సేవలు అందించారని, ఎంతోక్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేశారనితెలియజేశారు. షేర్ లింగంపల్లి డిఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్ మాట్లాడుతూ అన్ని జాతీయ ఆరోగ్య కార్య జిల్లా ముందంజలో ఉండడానికి డాక్టర్ వెంకట దాస్ మార్గదర్శకత్వం, సూచనలు సలహాలు చాలా విలువైనవని తెలియజేశారు. తదనంతరం ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, పర్యవేక్షణ సిబ్బంది, ఇతర సిబ్బంది డాక్టర్ ఎం.వెంకట్‌దాస్‌ని శాలువా మరియు పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేర్ లింగంపల్లి డిఎంహెచ్ఓ డాక్టర్ కె సుధాకర్ లాల్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ తార సింగ్ ,డాక్టర్ భీమా నాయక్ ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రఫిక్, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ రాజశేఖర్ , వైద్యాధికారులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ శివశంకర్, డాక్టర్ సంతోష్ అభిరామ్, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది డి పి ఎం ఓ సుకుమార్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, నేత్రాధికారి కోట్ర బాలాజీ, ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్ కృష్ణ రావు డీఈవో ప్రకాష్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షణ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గీత జయంతిని ప్రభుత్వ పరంగా నిర్వహించాలని భగవద్గీతను ప్రతి పాఠశాలల్లోవిద్యార్థులకు బోదించాలని యోగి అచ్యుత ఆశ్రమ సాధకులు విద్యశ్రీ గోవర్ధన్ శారి కోరారు. సోమ వారం జిల్లాకేంద్రంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో గాన గంధ ర్వులు ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి ఆధ్వర్యంలో గీత జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు అంతకు ముందు శ్రీ కృష్ణ పరమాత్ముని చిత్ర పటానికి భగవద్గీత గ్రంథాలకు పూజ లు నిర్వహించి భక్తులకు భగవద్గీత పుస్తకాలతోపాటు పండ్లు పంపిణి చేశారు ఈసందర్భంగా విద్యశ్రీ గోవర్ధన్ శారి మాట్లాడుతు భగవద్గీత పఠనం వలన ఆత్మ జ్ఞానం పెంపొంది జీవన శైలి విధానం మార్పుకు దోహద పడుతుందని ప్రతిఒక్కరు నిత్యం భగవద్గీత పఠనం అలవార్చుకోవాలని అన్నారు ఈకార్య క్రమంలోమఠం కమిటి ఉపాధ్యక్షులు రామకృష్ణ కళ్యాణి దేవదత్త డగె సంగనర్సింహులు కిరణ్ డగే అంబ్రెష్ డగే అర్చకులు రామకృష్ణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 31 వరకు పోలీస్ యాక్ట్ - ఎస్పీడీ జానకి

**పాలమూరు సూర్యన్యూస్:** మహబూబ్నగర్ జిల్లా పరిధిలో శాంతి భద్రతలు సమర్థంగా కొనసాగేందుకు డిసెంబర్ 01 నుండి డిసెంబర్ 31 వరకు పోలీస్ యాక్ట్ 1861లోని సెక్షన్ 30, 30(ఎ) నిబంధనలు అమలులో ఉంటాయని ఎస్పీ డి.జానకి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖ అనుమతి లేకుండా ఎలాంటి కార్ కార్యక్రమాలు చేపట్టవద్దని తెలిపారు. అనుమతి లేకుండా ధర్నా, రాస్తారోకో, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్ / సభలు, పెద్ద ఎత్తున నిర్వహించే సమావేశాలు, ప్రజలకు లేదా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలు, అశాంతి లేదా ఉద్రిక్తత సృష్టించే ప్రయత్నాలు, చట్టవ్యతిరేక కార్యక్రమాలను సహించబోమని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వాసు రాథోడ్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న రామనపల్లి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వాసు రాథోడ్ సోమవారం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి వాసు రాథోడ్ మాట్లాడుతూ, తండా లో ఉన్న గిరిజనులకు నిరంతరం అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గిరిజనులకు సేవ చేయడమే నా లక్ష్యం అని ఆయన తెలియజేశారు. తండాలో ఉన్న ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి



**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని ఎత్తం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండి నివారణ పద్ధతులను పాటించాలన్నారు. నివారణ పద్ధతులను పాటించడం ద్వారా ఎయిడ్స్ ను తరిమి కొట్టొచ్చు అన్నారు. డిసెంబర్ ఒకటవ తారీఖున నిర్వహించే ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా గీత పారాయణం



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలో సోమవారం భగవద్గీత పారాయణం చేశారు, దేవాలయంలో శివలింగం ఆంజనేయస్వామి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంత రం భగవద్గీత పారాయణం చేశారు, తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, గ్రామస్తులు చీమర్ల వెంకట్రెడ్డి, అర్జున్ రెడ్డి,వీరారెడ్డి ఉమాపతి పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నుండి నామినేషన్లు దాఖలు



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం భారతీయ జనతా పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. మూలమల్ల గ్రామంలో బీజేపీ అభ్యర్థిగా విష్ణువర్ధన్ రెడ్డి, బాల కిష్ట పురం గ్రామంలో బిజెపి అభ్యర్థిగా మాసన్న, పిన్నించర్ల బిజెపి అభ్యర్థిగా లక్ష్మి ,తూంపల్లి బిజెపి అభ్యర్థిగా పరుశరాములు నామినేషన్లు వేయడం జరిగింది .ఈ కార్యక్రమాలకు బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు, ఆత్మకూరు మున్సిపల్ అధ్యక్షుడు సూరి ,బిజెపి నాయకులు ఆనంద్ ,మాజీ మండల అధ్యక్షులు తంబలి విజయ్, మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటీసి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామ మాజీ ఎంపిటిసి విష్ణువర్ధన్ రావు కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నిరంజన్ రెడ్డి విష్ణువర్ధన్ రావుకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఆవులరమేష్, చిట్యా రాము, గ్రామ నాయకులు శేఖర్ గౌడ్, బిలకంటిరాజు, కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై తిరుపాజి



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న పలు గ్రామాలలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై తిరుపాజి తెలిపారు. సోమవారం మండలకేంద్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న పోలింగ్ స్టేషన్ ఎస్సై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ వేసే అభ్యర్థులు ర్యాలీతో వెళ్లరాదని సూచించారు. అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థి వెంబడి ప్రజలు గుంపులుగా వెళ్లరాదని ఆయన తెలియజేశారు . అదేవిధంగా గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎస్సై పరిశీలించారు.

## మీడియా సెంటర్‌ను సందర్శించిన సాధారణ పరిశీలకురాలు



**మహబూబ్‌నగర్,సూర్య ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయనీ దేవి కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియా సెంటర్ యొక్క పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించాలని అన్నారు. ప్రతిరోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తలను పరిశీలించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు సంబంధించిన వార్తలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా నోడల్ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి పి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా గీతా జయంతి ఉత్సవాలు





**పెబ్బేరు సూర్యన్యూస్:** గీతా జయంతి సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ లోని శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గీతా జయంతి ఉత్సవాలను శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమి మరియు సంత పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం వేణుగోపాల స్వామి. అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా బృందాలచే భగవద్గీత పారాయణ చేయడం జరిగింది. భజనలు చేస్తు శ్రీ కృష్ణ పరమాత్ముని ప్రతిమను, నారాయణస్వామి ప్రతిమలతో పట్టణంలోని వీధులలో శోభాయాత్ర నిర్వహించారు. హెూమం, వక్తలచే ప్రవచనాలు అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూమి మరియు సంత పరిరక్షణ కమిటీ సభ్యులకు, శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు, శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయి సేవాసమితి సభ్యులు, హిందూ జాగృతం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు జోరుగా సమర్పించిన నామినేషన్ పత్రాలు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వివిధ క్లస్టర్ లలో సర్పంచ్ అభ్యర్థులుగా ముస్తాపేట సిపిఎం పార్టీ నుండి సరస్వతి,ఆశన్ పల్లి నుండి రవీందర్ రెడ్డి,చాకల్ వాని పల్లి నుండి బి రాజ్ కుమార్,ఎల్సన్ పల్లి నుండి టి బస్వరాజ్ లోకుర్తి నుండి జోగి రాజు లు క్లస్టర్ లలో ఆయా సర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం ఏకాదశి మంచి రోజు కావడంతో పెద్ద ఎత్తున నామినేషన్ పత్రాలు సమర్పించారు.సాయంత్రం 5 గంటల వరకే పత్రాలు సమర్పించవలసి ఉండగా, రిటర్నింగ్ అధికారులు లోపలికి వచ్చిన కొంత మందికి అనుమతి ఇచ్చి మిగితా వారు మంగళ వారం సమర్పించాలని కోరారు.

## జిపిఓ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వినయ్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** జిపిఓ (గ్రామ పాలనా ఆఫీసర్స్) అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉరుకొండ మండలం రెడ్యా తండాకు చెందిన వినయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పాలన అధికారుల ఆవిర్భావ సభ తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో (తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్) (తెలంగాణ తాసిల్దారుల అసోసియేషన్) నాగర్ కర్నూల్ జిల్లా నేతృత్వంలో ఆవిర్భావ సభ నిర్వహించారు. వినయ్ 2019 లో టీఎస్ పి ఎస్ సి నిర్వహించిన వీఆర్వో ఉద్యోగానికి ఎంపికయ్యారు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తారని వినయ్ తెలిపారు.

## ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు నోటిఫికేషన్ విడుదల



**కొల్లాపూర్/కోడేరు, సూర్య న్యూస్:** కొల్లాపూర్ నియోజక వర్గంలోని ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్, రెండవ సంవత్సరం 3వ సెమిస్టర్, తృతీయ సంవత్సరం 5వ సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్ విడుదల అయిందని కళాశాల ప్రిన్సిపల్ ఎం.ఎన్ .ఉదయ్ కుమార్ మరియు కోఆర్డినేటర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించడానికి చివరి తేదీ డిసెంబర్ 27 కావున ఎగ్జామ్ ఫీజు డిసెంబర్ 27వ తేదీ వరకు కళాశాలకు వచ్చి చెల్లించ గలరని వారు కోరారు.5 వ సెమిస్టర్ పరీక్ష 07-02-2026 నుండి12-02-2026, 3 వ సెమిస్టర్ పరీక్ష 13-02-2026 నుండి 20-02-2026 వరకు మరియు మొదటి సెమిస్టర్ పరీక్ష 22-02-2026 నుండి 28-02-2026 వరకు జరుగును అని వారు తెలిపారు.

## ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ నీరజ్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలుపరుస్తున్న అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్ కు ఉత్తమ వైద్యాధికారిగా జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ అవార్డు ప్రదానం చేశారు. సోమవారం నాడు కలెక్టర్ సమావేశంలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ఆరోగ్య కార్యక్రమంలో ఆయనకు అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే రవికుమార్ , వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి ఉషారాణి వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం చాలా ప్రమాదకరం : ఎస్సై తిరుపాజి



**కోయిలకొండ సూర్యన్యూస్:** వాహనదారులు అతివేగంతో వాహనాలు నడిపితే చాలా ప్రమాదకరమని ఎస్సై తిరుపాజి తెలిపారు. సోమవారం మండలంలో ఉన్న పారుపల్లి శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థులు కోయిలకొండ వివేకానంద చౌరస్తాలో ట్రాఫిక్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ప్రమాదాలు గురించి క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు ట్రాఫిక్ సేఫ్టీ పై ఇచ్చిన ఉపన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులను ఎస్సై తిరుపాజి అభినందించారు. ఈ కార్యక్రమంలో, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి, ప్రధానోపాధ్యాయురాలు సుహార, నాసిర్ ,ఉపాధ్యాయులు అభిలాష్, వెంకటయ్య, పద్మ ,కృష్ణవేణి ,అరుణ ,యాసీన్ ,వెంకటేశ్వరమ్మ, వకుల ,పవిత్ర ,మానస, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన విజయవంతం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** సోమవారం ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతమైనట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి తెలిపారు. బందోబస్తు నిర్వహణలో ప్రతి స్థాయి సిబ్బందిని ప్రశంసించారు. వాహనచెక్కింగ్, రూట్ లైనింగ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆత్మకూరు శంకుస్థాపనల పర్యటన ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, పూర్తి శాంతియుత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది. వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, తెలిపారు. ప్రత్యక్ష పర్యవేక్షణలో సమగ్ర బందోబస్తు ఏర్పాట్లు చేసి, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేశారని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారి, కానిస్టేబుల్ స్థాయి వరకు అందరూ చూపిన కర్తవ్యనిబద్ధత ప్రశంసనీయమైనది. విభాగాల మధ్య అద్భుత సమన్వయం, సమయపాలన, శ్రద్ధతో వ్యవహరించడం వలన పర్యటన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగిసింది. తమ విధుల్లో అంకితభావంతో విధులు నిర్వహించిన ప్రతి పోలీసు సిబ్బందికి ఎస్పీ గారు ప్రత్యేకంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు,ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని అనుసరించి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఎస్ఐ విక్రమ్ పేర్కొన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని,ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో ఒక వర్గం మీద,మరొక వర్గం రెచ్చగొట్టే విధంగా,వర్గవైశ్యామ్యాలు రేకెత్తించే పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఆత్మకూరు టూ గద్వాల హై లెవల్ బ్రిడ్జ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులు వాకిటి శ్రీహరి, దామోదర్ రాజ నరసింహ, జూపల్లి కృష్ణారావు,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్:** పలు భారీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి 121 కోట్లతో ఆత్మకూర్ %-%గద్వాల హై లెవెల్ బ్రిడ్జ్‌కు శంకుస్థాపన, 23 కోట్లతో 50 పడకల ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణానికి శ్రీకారం,15 కోట్లతో మునిసిపల్ అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్, 4 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం ప్రారంభం, 83 లక్షలతో కొత్త మార్కెట్ యార్డ్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఇంచార్జీ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జూపల్లి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ప్రణాళిక సంఘం వైస్ ప్రెసిడెంట్ చిన్నారెడ్డి,ఎమ్మెల్యేలు మేఘారెడ్డి,జి.మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టాలి - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** హెచ్ఐవి /ఎయిడ్స్ నివారణ పై క్షేత్రస్థాయిలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టాలని ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. సోమవారం నాగర్కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ ఎయిడ్స్ డే అవగాహన కార్యక్రమాన్ని మన జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ వైద్య మరియు ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు కలిసి 2030 సంవత్సరం నాటికి నాగర్కర్నూల్ జిల్లాలో హెచ్ఐవి /ఎయిడ్స్ అంతమందించాలని కోరారు ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూపకూడదని, హెచ్ఐవి రోగులు క్రమం తప్పకుండా ఏఆర్టి మందులు వాడే విధంగా ఫాలో అప్ చేయాలి అని కలెక్టర్ సూచించారు .జిల్లా వైద్య మరియు శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ గత సంవత్సరం జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో సాధించిన ప్రగతిగురించి కలెక్టర్‌కి వివరించారు తదనంతరం హెచ్ఐవి/ ఎయిడ్స్ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన జిల్లా మరియు తాలూకా ఆస్పత్రుల సూపరింటెండెంట్, డిసిహెచ్ఎస్ స్కూల్, గైనకాలజిస్ట్ డాక్టర్లకు, వైద్యాధికారులకు, నర్సింగ్ ఆఫీసర్లకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు జ్ఞాపికలను మరియు ప్రశంసా పత్రాన్ని అందించారు. అవగాహన కార్యక్రమం తదనంతరం కలెక్టరేట్ ఆవరణలో అవగాహన ర్యాలీని డిఎమ్‌హెచ్ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్, జీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి,జిజిహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రామకృష్ణ, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ గౌసియా, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ తారా సింగ్, డాక్టర్ భీమా నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజశేఖర్ ,డాక్టర్ రఫీక్, వైద్యాధికారులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ శివశంకర్, డాక్టర్ సంతోష్ అభిరామ్, దిశ కార్యక్రమ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, డిడిఎం సాయి, రవీందర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు




**గద్వాల్ సూర్య న్యూస్ :** ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారము గద్వాల్ మండలం మరియు జమ్మిచేడు గ్రామంలో ఎచ్ఐవి/ ఎయిడ్స్/ఎస్టీఐ /టీ బి వంటి వ్యాధులపై నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓఎంఐఎఫ్ మండల కోఆర్డినేటర్ వి.అనురాధ మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు రకాలుగా సోకుతుందని తెలియజేశారు. కలుషితమైన సూది/ సిరంజీలను వాడరాదని, హెచ్ఐవి సోకిన వ్యక్తి నుండి రక్తం తీసుకోరాదని, హెచ్ఐవి సోకిన వ్యక్తులతో లైంగిక సంబంధం పెట్టుకోరాదని తప్పనిసరి అయితే కండోమ్ వాడాలని, ఒకవేళ తల్లికి హెచ్ఐవి సోకినట్లయితే కచ్చితంగా ఆసుపత్రిలో కాన్పు చేయించుకోవాలని తద్వారా పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా నివారించవచ్చు అని తెలియజేశారు. క్షయ వ్యాధి ఎస్ టీ ఐ పైన కూడా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ 18 నుంచి 60 సంవత్సరముల గల వ్యక్తులు ఎవరైనా హెచ్ఐవి పరీక్షలు చేయించుకొని హెచ్ఐవి ఉన్నదో లేదో తెలుసుకోవాలని హెచ్ఐవి సోకిన ఎవరు కూడా భయపడరాదని ఏ ఆర్ టీ మందుల ద్వారా జీవితకాలన్ని పెంచుతాయని తెలియజేశారు. అలాగే హెచ్ఐవి ఉన్న వ్యక్తుల వల్ల వివక్షత చూపరాదని ఒకవేళ వివక్షత చూపితే పి ఎల్ ఎచ్ ఐ వి 2018 ప్రకారం జైలు శిక్ష కూడా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యు డి సి సెంటర్ విద్యార్థులు ,టీచర్, ఓఎంఐఎఫ్ హెల్త్ వర్కర్లు ,జోగిని, లు మరియు ఇతరులు పాల్గొనడం జరిగింది.

## ఎయిడ్స్ పై అవగాహన ఉండాలి : జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** ఎయిడ్స్ వ్యాధి పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ అన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీస్ సింగారం చౌరస్తా లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ఎచ్.ఐ.వి. అనేది ఒక తీవ్రమైన వ్యాధి, కానీ దాని గురించి అవగా హన కలిగి ఉండటం, నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మనం ఈ వ్యాధిని అరికట్టవచ్చు నని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి సారిగా 1988 లో ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 1 వ తేదీన నిర్వహిస్తారన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించినవారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసం ఈరోజును జరుపుతారనీ తెలిపారు.పూర్తి వివరాలు చికిత్సకోసం 15100 టోల్ ఫ్రీ నీ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, లీగల్ ఎయిడ్ కౌన్సెల్స లక్ష్మిపతి గౌడ్, డాక్టర్ కే.జయచంద్ర మోహన్ డాక్టర్.ఆర్.సత్య ప్రకాష్ రెడ్డి ఆశ వర్కర్స్ పారాలీగల్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

## రైతులను అప్రమత్తత చెయ్యండి, ధాన్యం తడవకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి

### - వర్షాల నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచన



**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈనెల , 2వ, 3వ తేదీలలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో వరి ధాన్యం, పత్తి, తడవకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో పంట సాగు చేసిన వరి కోతలు కోసిన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ధాన్యం వర్షానికి తడవకుండా చూడాలని వ్యవసాయ, మార్కెటింగ్ డిఆర్డిఏ పౌరసరఫరాల శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో రెండు రోజుల పాటు జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ రైతులకు అన్ని విధాలా సహకరించాలని కోరారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యం తడవకుండా అవసరమైన తాట్పాళ్ళను రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని, వరి, పత్తి రైతులను అప్రమత్తం చేస్తూ అధికారులు కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్,జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహారావు, మార్కెటింగ్ శాఖ అధికారి పాల్గొన్నారు.

## షీటీమ్‌లతో మహిళలు, బాలికలకు భద్రత : ఎస్పీడీ. జానకి



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటుచేసిన షీ టీమ్స్ తో మహిళలు, బాలికలు, విద్యార్థినులకు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రక్షణ కల్పిస్తుందని ఎస్పీడీ జానకి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు స్టేషన్, రైల్వే స్టేషన్, విద్యాసంస్థలు, రద్దీ ప్రదేశాలలో రోజువారీ పహారా నిర్వహిస్తూ వేధింపుల ఘటనలను అరికట్టడంలో ముందంజలో ఉన్నారు. నవంబర్ 1 ఒకటి నుండి 30 వరకు చేపట్టిన కీలక చర్యల్లో మొత్తం 23 ఫిర్యాదులు అందాయని తెలిపారు. నలుగురికి కౌన్సెలింగ్, 17 మంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారని, ఇద్దరిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశామని, నలుగురిపై ఈ పెట్టి కేసులు అయ్యాయని, 38 కేంద్రాల్లో మహిళా %-% బాలికల అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. 95 హాట్‌స్పాట్ ప్రదేశాలను సందర్శించారని, పిర్యాదు వచ్చిన వెంటనే షీ టీమ్స్ స్పందించి, మహిళల భద్రతకు ప్రమాదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారని తెలిపారు. జిల్లాలోని ప్రతి మహిళ, బాలిక, విద్యార్థిని వేధింపులకు గురైతే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ - 8712659365 డయల్%-%100 కు కాల్ చేయాలని ప్రకటనలో తెలిపారు.

## పాతపల్లి గ్రామం ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేశాం

- ఎనుముల చైతన్య భారతి బి.ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి
- మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు సూర్యన్యూస్:** పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామము నుండి ఎనుముల చైతన్య భారతి ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ నుండి. సోమవారం 50మంది సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో బి.ఆర్.యస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైతన్య భారతి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో మాకు ఎటువంటి అభివృద్ధికాని, వ్యక్తిగత పనులు కూడా జరగలేదని అందుకే బి.ఆర్.ఎస్ పార్టీతో అభివృద్ధి సాధ్యం అని నమ్మి పార్టీలో చేరుతున్నాం అని ఆమె అన్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గతములో పాతపల్లి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేశామని నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చినందుకు మీకు అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఐకమత్యంతో గ్రామ సర్పంచిగా చైతన్య భారతి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నందిమల్ల. అశోక్, ఆవుల. రమేష్, చిట్యాల .రాము గ్రామ నాయకులు వెంకటయ్య, గోవిందు, ఎం.నాగేష్, కరుణాకర్, శ్రీనివాసులు, ఆశన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సాతాపూర్ నామినేషన్ క్లస్టర్ పరిశీలించిన తహసీల్దార్

- ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలి



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ క్లస్టర్‌ను సోమవారం తహసీల్దార్ శ్రీనివాసులు స్వయంగా సందర్శించి అక్కడి ఏర్పాట్లను సమీక్షించారు. అధికారులు అందుబాటులో ఉండటం, నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా సాగించేందుకు తీసుకున్న చర్యలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడిన ఆయన, ఎన్నికలు ప్రజాస్వామ్యపు పండుగ అని, వాటిని ప్రశాంతంగా, నిష్పాక్షికంగా నిర్వహించడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. ప్రజలు, అభ్యర్థులు, పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఆయన హెచ్చరించారు. నామినేషన్ ప్రక్రియలో గానీ, ప్రచారంలో గానీ, ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం, డబ్బు పంపిణీకి పాల్పడడం, గుంపులుగా తిరగడం, శాంతిభద్రతలకు భంగం కలిగించే ఏ చర్యైనా కఠినంగా తీసుకోబడుతుందని స్పష్టం చేశారు.ఎన్నికల నిబంధనలు అందరికీ సమానంగా వర్తిస్తాయని, ఉల్లంఘనలకు ప్రభుత్వమే కాకుండా ఎన్నికల సంఘం కూడా ప్రత్యేక దృష్టి పెట్టిందని తహసీల్దార్ పేర్కొన్నారు. ప్రజలు ఏవైనా అనుమానాస్పద చర్యలు కనిపించిన వెంటనే అధికారులకు సమాచారమివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండల అధికారులు పాల్గొన్నారు.

## కోడిగంటి కృష్ణారెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న



**రేవల్లి సూర్య న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలోని సోమవారం కోడిగంటి కృష్ణారెడ్డి దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న పాల్గొన్నారు. కోడిగంటి కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న మాట్లాడుతూ నాతోటి కళాకారుడు కృష్ణా రెడ్డి మన మధ్యన లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. గతంలో కృష్ణారెడ్డితో ఉన్న బంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, కాల కుర్మయ్య, కాలా విష్ణు, ఎద్దుల కుర్మయ్య, పొట్టల సాయి, రమేష్, నారం రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి..

# కానీ చేతలు గడప దాటడం లేదు

- పాలమూరులో తట్ట మన్ను తీయలే
- శంకుస్థాపనలు తప్ప రెండేళ్లలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు ఒక్క ఇటుక కూడా వేయలేదు
- చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేసి సాగునీళ్లు ఇవ్వాలి
- బోనస్ అని బోగస్ మాటలు చెప్పారు .. బ్రోకర్ల అవతారం ఎత్తారు
- మక్తల్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తిప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు గడప దాటడం లేదని మాజీ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు.మక్తల్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు.ఈ సందర్భంగా మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ చూసుకోని ముర్వ .. చెప్పుకుని ఏడ్వ అన్నట్లుంది ఉమ్మడి పాలమూరు జిల్లా పరిస్థితి,పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం తప్ప రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదని వ్యాఖ్యనించారు.శంకుస్థాపలు చేయడం తప్పా..రెండేళ్లలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ పాఠశాలలకు ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు.అప్పుల గురించి అబద్ధాలు చెప్పడానికి రేవంత్ రెడ్డికి కొంచెం అయినా సిగ్గు ఉండాలని,పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన అప్పు కేవలం రూ.3.48 లక్షల కోట్లు .. చేసిన అభివృద్ధి, గణాంకాలు కండ్ల ముందు ఉన్నాయని అన్నారు.కేవలం రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కార్పోరేషన్ రుణాలు కాకుండానే రూ.2.50 లక్షల కోట్లు అప్పుచేశారని మండిపడ్డారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎగ్గొట్టారు.. అభివృద్ధి పనులు పక్కన పెట్టారని అన్నారు.అన్నం పెట్టే రైతన్నలను గాలికి,పంటలను వాటి కర్మానికి వదిలేశారని...బోనస్ అని బోగస్ మాటలు చెబుతూ..బ్రోకర్ల అవతారం ఎత్తారని విమర్శించారు.తెలంగాణ రైజింగ్ అంటూ అప్పులు తెస్తుండడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు.కరోనా లాంటి కష్టకాలం లోనూ తెలంగాణ రెవెన్యూ 25 శాతం వరకు పెరిగిందని, కాంగ్రెస్ పాలన పుణ్యాన ఈ ఏడాది - 0.76 % శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు.అడ్డగోలు అప్పులు చేసి అభివృద్ధిని తిరోగమనం వైపు నడిపిస్తూ..రైజింగ్ అంటూ పొంకనాలు కొట్టడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనమని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యనించారు.కూట్ల రాయి తీయలేనోడు?ఏట్ల రాయి తీస్తా అన్నాడట.. కొడంగల్ సభలో రేవంత్ రెడ్డి 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పంచాయతీలను రెండేళ్ల పాలనతో భ్రష్టు పట్టించిన రేవంత్ రెడ్డి? అభివృద్ధి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ఇక విద్యా వ్యవస్థనయితే అస్తవ్యస్తం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలమూరు ప్రాజెక్టులను గాలికి వదిలేశారని,రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేసి సాగునీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**మల్దకల్ సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేసిన ప్రతి అభ్యర్థికి ఎన్నికల వ్యయముల ఖాతా నిర్వహణ పత్రాలను విధిగా అందజేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం మల్దకల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన మల్దకల్ 1, ఎంఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మల్దకల్ 2, తాటికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు స్థానాలకు కేటాయించిన రిజర్వేషన్స్ ప్రకారం సంబంధిత అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించాలనీ రిటర్నింగ్ అధికారులకు సూచించారు.. పోటీ చేయు అభ్యర్థుల నుంచి అవసరమైన ధృవపత్రాలను తీసుకొని విధిగా దరఖాస్తుకు జత పరచాలని, డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులతో నిర్దేశిత డిపాజిట్ తీసుకొని తగిన రసీదును ఇవ్వాలని పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే అనుమతించాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థులు సంబంధిత గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులను పెండింగ్ లేకుండా కట్టించుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఇతర అంశాలపై ముద్రించిన పత్రాలను నామినేషన్ వేసిన వారికి అందజేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటరు జాబితాను పరిశీలించారు. నామినేషన్ వేసిన అభ్యర్థుల వివరాలను నోటీసు బోర్డులో ఏ రోజుకు ఆ రోజు అతికించాలన్నారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి నామినేషన్ వేసేందుకు వచ్చే వారికి అవసరమైన సలహాలు అందజేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. నామినేషన్స్ వేసిన అభ్యర్థుల వివరాలను టీ పోల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత నామినేషన్ వేసేందుకు వచ్చేవారిని కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని, నిర్దేశిత సమయంలోగా కేంద్రంలోపల ఉన్న వారి నుంచి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఎంఈఓ సురేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ పక్రియను సజావుగా జరిగేలాచుడాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**మదనాపురం సూర్య:** ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన పెంచుకుని పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన పెంచుకుని పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పిఓ ఏపీవోలు పోలింగ్ రోజు చేపట్టాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ మోహన్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757